01ATP11_01ATP11.qxd 12-11-2022 PM 10:15 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 13 నవంబర్ 2022 పేజీలు : 04




# లోక్ అదాలత్‌ను ప్రారంభించిన జిల్లా జడ్జి

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయశాఖ అధికారులతోపాటు జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లి మేరకు అదనపు ఎస్పీలు జె.రామ్మోహనరావు, ఇ.నాగేంద్రుడు, అనంతపురం డిఎస్పీ జి.ప్రసాదరెడ్డి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. లోక్ అదాలత్‌లో ఉభయులు రాజీపడి తగిన క్రిమినల్ కేసులు, అన్ని సివిల్ తగాదాలు, మోటార్ యాక్సిడెంట్ పరిహార కేసులు, వర్క్‌మెన్ కంపెన్షన్ కేసులు, కుటుంబ తగాదాలు, లేబర్ కోర్టు కేసులు, చిట్ ఫండ్ కంపెనీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు పరిష్కారమయ్యే దిశగా ఈ కార్యక్రమంలో చర్యలు చేపట్టారు.

లోక్ అదాలత్‌ను ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి శ్రీనివాస్

# వర్షంలో తడుస్తూ గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే దుద్దుకుంట



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

**అమడగూరు, నవంబర్ 12 ప్రభాతవార్త**

వర్షంలో తడుస్తూ మండలంలోని మహమ్మదాబాద్ గ్రామ పంచాయతీలోని తిమ్మిరికుంటపల్లి, సంగీతంపల్లి, పట్రవాండ్లపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ వారి యోగక్షేమాలను అడుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ ఆరా తీశారు. గ్రామాల్లో సమస్యలు వుంటే వాటిని అక్కడికక్కడే ఆయాశాఖల అధికారులతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే కార్యకర్తలతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ప్రతిపక్షంలో వున్నప్పుడు పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలు ప్రతి ఒక్కటి అడిగి తెలుసుకుని వాటిని ప్రభుత్వం వచ్చాక నెరవేరుస్తున్నామన్నారు. మూడేళ్లలో ప్రతి రైతుకు మధ్యవర్తి లేకుండా వారి ఖాతాల్లోకి కోట్ల రూపాయలు జమ చేశామని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలు అందచేస్తున్నామన్నారు. త్వరలోనే జగనన్న గృహ నిర్మాణాలు జరుగుతాయని ప్రస్తుతం వాటిపై సర్వే నిర్వహించామన్నారు. మండలాల వారిగా ప్రతి లబ్దిదారునికి జగనన్న గృహం కట్టిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ సూరిరెడ్డి, జెడ్పిటిసి కవితాశంకర్‌రెడ్డి, ఎంపిడిఓ షేక్‌నసీమా, వ్యవసాయశాఖ అధికారులు, మాజీ కన్వీనర్ శేషురెడ్డి, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నక్కల చెన్నప్ప, సహకార బ్యాంకు అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, బొట్టుస్వామి, ఎస్ఐ వెంకటనారాయణ, సర ్పంచులు కొమ్ము సునీత, సద్దపల్లి శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శంకరప్రసాద్‌రెడ్డి, ఆదినారాయణ, లక్ష్మీనరసమ్మ, ఆర్ఐ ఈశ్వరయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ అనిల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సునియాబేగం, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, నాగరాజు, అంజనప్ప, సూర్యనారాయణరెడ్డి, నారాయణ, శ్రీరాములు, లక్ష్మీనరసమ్మ, సీనియర్ నాయకులు అన్సర్, సుబుక్తులబాష, హనుమంతరెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, ఉత్తప్ప, నాగరాజు, జెసిబి బాబురెడ్డి, రంగారెడ్డి, మల్లి, ఉపసర్పంచు నవీన్, కో ఆప్షన్ మెంబర్ ఖాజాపీర్, పట్టణ కన్వీనర్ సుధాకర్, రాజు, యువజన నాయకులు గోపి, శంకర, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపతో గండం తప్పింది..!

## కూర్మాజిపేటలో 30 ఏళ్ల విద్యుత్తు సమస్యకు పరిష్కారం



స్తంభాల మార్పిడిని చూపిస్తున్న గ్రామస్థులు

**తాడిపత్రి, నవంబర్ 12 ప్రభాతవార్త**

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 30 ఏళ్లకు పైగా ఆ గ్రామస్థులు గండం పక్కన పెట్టుకొని జీవనం సాగించారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని దిన దిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్నట్లు ఇంత కాలం ఆ గ్రామస్థులు కాలం వెళ్లదీస్తున్నారు. యాడికి మండలం కూర్మాజిపేట గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఈ సమస్య గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో పరిష్కారమైంది. 123 కుటుంబాలు, 490 మంది జనాభా, 250 మందికి పైగా ఓటర్లున్న ఈ గ్రామంలో ఉన్న విద్యుత్తు స్తంభాలన్నీ ఇనుపవే కావడంతో విద్యుత్తు ప్రమాదం పొంచి ఉండేది. విద్యుత్తు ప్రమాదాన్ని తప్పించుకోవడానికి ఇనుప స్తంభాలకు రబ్బరు ట్యూబులను చుట్టి జాగ్రత్త పడేవారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా గుత్తేదారు సహకరించడం లేదంటూ దాటవేస్తూ వచ్చారు. ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో పలువురు మహిళలు ఈ సమస్యపై మొరపెట్టుకున్నారు. దీంతో స్పందించిన ఆయన ఈ సమస్యను వేగంగా పరిష్కరించాలని విద్యుత్తు అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ గుత్తేదారు వాయిదా వేస్తున్నాడని అధికారులు వంత పాడారు. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే సదరు గుత్తేదారున్ని తొలగించి పనులైనా చేయండి లేదా తానే స్వయంగా సదరు సమస్య పరిష్కారానికి దిగాల్సి వస్తుందని విద్యుత్తు అధికారులను మందలించారు. ఉన్న ఫలంగా ప్రయివేటు కూలీలను ఏర్పాటు చేసుకొని విద్యుత్తు సిబ్బందే ఇనుప స్తంభాల స్థానంలో సిమెంటు స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్తు సరఫరాను అదే రోజు పునరుద్ధరించారు. ఇనుప స్తంభాల స్థానంలో సిమెంటు స్తంభాలు రావడంతో గ్రామస్థులు గడప గడపతో మాకు గండం తప్పిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే పెద్దారెడ్డికి, సర్పంచి అరుణ నాగేష్‌కు, ఉప సర్పంచి ప్రవీణ్‌కు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# పేదలకు మేలు చేయాలన్నదే సీఎం జగన్ సంకల్పం

## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



బుద్ధి మాంద్యం చిన్నారితో ఆప్యాయంగా పకలరిస్తున్న ఎమ్మెల్యే



సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, నవంబర్ 12 ప్రభాతవార్త**

పేదలకు న్యాయం చేయాలన్నది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.

నగరంలోని 9, 10 డివిజన్ల పరిధిలో స్థానిక కార్పోరేటర్లు లక్ష్మిదేవి, దేవీలతో కలిసి గడపగడపకు మన ప్రేభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వె ంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి సమస్యలను ఆరాతీశారు. ఈ సందర్భంగా స్థానికులు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. ప్రజలకు గడప వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సచివాలయ సిబ్బంది, వార్డు వాలెంటీర్లు ప్రజలకు మేలు చేయాలన్న భావనతో పనిచేయాలని సూచించారు. అమ్మ ఒడిద్వారా విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాటలు వేస్తున్నారని, అర్హులందరికీ అమ్మఒడి చేరేలా చూడాలని సూచించారు. ఏ ఇంటికి వెళ్లినా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆనందంగా చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్‌తోపాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# పోలీసులు సివిల్ పంచాయితీలకు దూరంగా ఉండాలి

## - ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయాలి

## - ఫోక్సో నేరాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలి - అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్



డిఐజికి స్వాగతం పలుకుతున్న డిఎస్పీ



డిఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న డిఐజి రవిప్రకాష్

**కదిరి, నవంబర్ 12, ప్రభాతవార్త**

పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది భూ తగాదాలు అనగా సివిల్ పంచాయితీల్లో ఎట్టి పరిస్థితుల్లో తలదూర్చరాదని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంలో కదిరి సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం డిఐజి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కదిరి సబ్ డివిజన్ పరిధిలో నమోదైన స్పెషల్ గ్రేవ్, ప్రాపర్టీ అఫెన్స్‌స్, రికవరీ శాతం యుఐ, పిటి తదితర కేసులను డిఐజి సమీక్షించారు. ఈ తరహా కేసుల్లో మండల, పట్టణ స్థాయిలో పోలీసు అధికారులు ఎలాంటి పురోగతి సాధించారో డిఎస్పీ ఎలాంటి సూచనలు సలహాలు ఇచ్చారో ఆయన ఆరా తీశారు. సబ్ డివిజన్ పరిధిలో తరచూ చోటు చేసుకుంటున్న ఎస్సీ, ఎస్టీ కేసుల నియంత్రణలో భాగంగా ముఖ్యమైన విద్యాసంస్థలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలు అధికంగా ఉన్న గ్రామాలల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. కింద స్థాయి సిబ్బంది నుండి డిఎస్పీ స్థాయి అధికారుల వరకూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి పోక్సో నేరాల నియంత్రణకు కళ్లెం వేసి అమ్మాయిలు మోసపోకుండా చైతన్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులదేనన్నారు. పట్టణంలోని బంగారు షాపులో పనిచేసే వ్యక్తి హత్యకేసును వేగవంతంగా ఛేదించాలని ఆదేశించారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ అసాంఘిక కార్యాకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. మరీ ముఖ్యంగా డివిజన్ పరిధిలో మహిళలపై నేరాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని డిఐజి పేర్కొన్నారు.

ఈ వార్షిక తనిఖీలో కదిరి డిఎస్పీ భవ్యకిశోర్, సిఐలు తమ్మిశెట్టి మధు, శివశంకర్‌నాయక్; నిరంజన్‌రెడ్డి, ఎస్సైలు ఇస్మాయిల్‌ఖాన్, శ్రీనివాసులు, ఇసాక్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**కదిరి, నవంబర్ 12, ప్రభాతవార్త**

వివిధ జబ్బులతో బాధపడుతూ ఆరోగ్యశ్రీ పథకం వర్తించని లబ్ధిదారులకు శనివారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి చేతుల మీదుగా 14 మంది లబ్ధిదారులకు రూ 8.69 లక్షల రూపాలయ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులు సొంత డబ్బులు ఖర్చు చేసుకుని వివిధ జబ్బులకుగాను ఆపరేషన్‌లు ఇతర మందుల ఖర్చుల బిల్లులకు చెల్లింపుల కోసం సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వారందరికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో లబ్ధిదారులందరూ ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వంకమద్ది రాము, జడ్పిటిసిలు బాలక్రిష్ణనాయుడు, భాస్కర్‌రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులనాయుడు, వైస్ ఎంపిపి కేశవరెడ్డి, సర ్పంచ్ మణికంఠనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ కేసులకు లోక్ అదాలత్‌లో చక్కటి పరిష్కారం

## -పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ పిలుపు



లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

**పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ ద్వాఅర చక్కటి పరిష్కారం లభిస్తుందని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ పిలుపునిచ్చారు. శనివారం జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన పుట్టపర్తిలో లోక్‌అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా 89 కేసులు పరిష్కరిచబడ్డాయి. అలాగే సెకెండ్ క్లాస్ కోర్ట్ ధర్మవరం బెంచ్‌కి ఇన్‌చార్జ్ జడ్జి హోదాలో జడ్జి రాకేష్ మరో 151 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి రాకేష్ మాట్లాడుతూ, చిన్నపాటి తగాదాలు, మనస్పర్థలు, మూలంగా పట్టింపులకు పోయి కేసులు నమోదు చేసుకొని యేళ్ళ తరబడి కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోకుండా కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడం ద్వాఅర కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు. త ద్వారా గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు దోహదపడడంతో పాటు, కోర్టుకు పనిభారం తగ్గడంతో పాటు కక్షిదారులకు సత్వర న్యాయం లభిస్తుందని ఆయన తెలియజేశారు. కావున ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగమల్లేశ్వర రెడ్డి, అతావుర్ రహిమాన్, లెక్కల యదుభూషణ్, రాజేంద్రప్రసాద్ రెడ్డి, పూజారి ప్రసాద్, అర్బన్ సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, రూరల్ సిఐ జయనాయక్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్లు..!

- పునాదులు, బేస్‌మట్టం స్థాయిల్లో నిర్మాణాలు ఆగిపోతున్నాయి
- అరకొర సౌకర్యాలతో లబ్దిదారులకు అష్టకష్టాలు తప్పడంలేదు
- జగనన్న కాలనీల పర్యటనలో జనసేన నాయకుల విమర్శ



బేస్‌మట్టం స్థాయిలో ఆగిపోయిన ఇంటి వద్ద జన సైనికుల ఆందోళన



విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె రెండుగా చీలిన దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త**

జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్లు మిగుల్చుతున్నాయని జనసేన పార్టీ నాయకులు విమర్శించారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు శనివారం జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు పట్టణంలోని చాబాల, హోతూరు రోడ్లలోని, కొలిమి లేఅవుట్‌లోని జగనన్న కాలనీ లేఅవుట్లలో ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ఇంటిపట్టాలిచ్చి ఇంటి నిర్మాణాలు ప్రారంభమై ఏడాది పూర్తీఅయినా ఇంటి నిర్మాణాలు పునాదులు, బేస్‌మట్టం స్థాయిల్లోనే ఆగిపోయి ఉండాన్ని గమనించి అక్కడే బైటాయించి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి గౌతమ్‌కుమార్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇంటిని నిర్మించి ఇస్తామని మాటమార్చి ఇప్పుడు మీరే ఇళ్లు నిర్మించుకోండని కేవలం 1.8 లక్షల రూపాయలు ఇస్తోందని ప్రభుత్వం ఇచ్చే డబ్బుతో బేస్‌మట్టం కూడా పూర్తీ కావడంలేదని ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా 1.5 సెంట్లలో ఇంటి నిర్మాణం పూర్తీ చేసుకోవాలంటే నేటి పరిస్థితుల్లో 6 నుండి 8 లక్షల రూపాయలు ఖర్చు అవుతోందని ఈ లెక్కన జగనన్న ఇల్లు నిర్మించుకునే లబ్దిదారుకు కనీసం 5 లక్షల అప్పు మిగులుతోందన్నారు. ఇంటి నిర్మాణాలు చేపట్టుకోవడానికి అవసరమైన ఇసుక సరఫరా అస్తవ్యస్థంగా ఉందన్నారు. చాబాల, హోతూరు రోడ్లలోని లేఅవుట్లలో దాదాపు 500 మందికి పట్టాలిచ్చినా ఒక ఇళ్లు నిర్మాణం కూడా జరుగడంలేదని దీనికి కారణంగా ఆ లేఅవుట్ పట్టణానికి దూరంగా ఇంటి నిర్మాణానికి అనుకూలంగాలేని వంకపారే భూమి కావడమేనన్నారు. ఇప్పటికైనా స్ప ందించి ప్రభుత్వమే ఇంటి నిర్మాణాలు పూర్తీచేసి లబ్దిదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూడేరు, బెలుగుప్ప మండలాల అధ్యక్షులు నాగేష్, కాసంశెట్టి సుధీర్, నాయకులు దేవేంద్ర, రాజేష్, అబ్దుల్, మల్లికార్జున, మల్లేష్‌గౌడ్, జయకుమార్, ప్రియతమ్, భోగేష్, గోపి, సురేష్, రమేష్, ప్రశాంత్, రామాంజి, మధు, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 12-11-2022 PM 10:15 Page 1



## వేడుకగా గోనుగుంట్ల దంపతుల పెళ్ళిరోజు వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న బిజెపి నాయకులు

ధర్మవరం టౌన్; నవంబర్ 12 ప్రభాత వార్త : ధర్మవరం మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల నారాయణ నిర్మలమ్మ దంపతుల పెళ్ళిరోజు శనివారం వేడుకగా జరిగింది. స్థానిక నాయకులు పట్టణంలోని అయ్యప్పస్వామి, షిర్డిసాయి దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించి వారి దాంపత్యజీవనం సుఖంగా సాగాలని దేవున్ని ప్రార్థించారు. తమ అభిమాన గోనుగుంట్లదంపతులు ఆయురారోగ్యంతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. వారి అన్యోన్య జీవనంపలువురికి ఆదర్శం కావాలని వారు కోరుకున్నారు. అంతకుముందు వారు కేక్‌కట్‌చేసిగోనుగుంట్ల దంపతులకు పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులుడిష్‌రాజు,అరవిందరెడ్డి, తుంపర్తి పరమేష్, దుస్సా కృష్ణ, గంధమనేని నారాయణస్వామి,నబీరసూల్, మలకాపురం బాబా, నారాయణస్వామి యాదవ్, బొడిగల గిరిధర్, గోపాల్‌లతో పాటు పెద్దసంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 820 కేసుల పరిష్కారం

**-రూ.11.33 లక్షల సెటిల్‌మెంట్ మొత్తాలు, అపరాధ రుసం వసూలు**



కక్షిదారులను విచారిస్తున్న ఇంచార్జ్ మేజిస్ట్రేట్ సుజన్‌కుమార్

**ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక మున్సీఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో శనివారం జూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ సుజన్‌కుమార్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆదిలింగయ్యల ఆధ్వర్యంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 820 కేసులు పరిష్కారంకాగా కక్షిదారులను నుండి 11,33,468 రూపాయలు సెటిల్‌మెంట్ మొత్తాలు, అపరాధ రుసం వసూళు చేయడం జరిగిందని కోర్టు వర్గాలు తెలిపాయి. లోక్ అదాలత్‌లో 748 పెట్టీ కేసులు, 45 ఐపీసీ కేసులు, 27 బ్యాంక్ పిఎల్‌సి కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఏపీపీ, బార్ అసోసియేషన్ సభ్యులు, ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాధ్, రూరల్ సీఐ బి.శేఖర్, ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, పాల్తూరు ఎస్‌ఐలు, సెబ్ అధికారులు, బ్యాంకర్లు బ్యాంకర్లు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం

**-శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు**



శ్రీవారి ప్రాకారోత్సవం జరుగుతున్న దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లో వెలసిన శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం కార్తీక శనివారం సాయంత్రం శ్రీవారి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చి న అనంతరం ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. వివిద ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు కొండపైన శ్రీవారిని కొండకింద శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి తలనీలాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకోగా భక్తులకు ప్రసాదం పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు గుండుస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ గంగా గౌరి పూల రథోత్సవం

**-బావిలో అమ్మవారి ప్రతిమ నిమజ్జనం**



పూలరథోత్సవంలో కొలువైన శ్రీ గంగా గౌరి అమ్మవారు

**ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం కార్తీక శనివారం తెల్లవారుజామున శ్రీ గంగా గౌరి అమ్మవారి పూల రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరం చి విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసిన ట్రాక్టర్‌లో శోభాయమానంగా తీర్చిదిద్ది న అమ్మవారి ప్రతిమను కొలువుదీర్చి యువతులు, చిన్నారులు హారతులతో ముందు నడవగా మేళతాళాల మధ్య రథోత్సవం గ్రామంలో కొనసాగింది. గ్రామం నుండే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల నుండి కూడా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్‌వద్దగల బావిలో అమ్మవారి ప్రతిమను నిమజ్జనం గావించారు.

## బకాయి గ్రాట్యూటీ, జీతాలు అడిగితే అరెస్టులు చేయడం దారుణం

**-విలేఖరుల సమావేశంలో సీఐటీయు రాష్ట్ర నాయకులు జి.ఓబులు**



విలేఖరులతో మాట్లాడుతున్న సీఐటీయు రాష్ట్ర నాయకులు జి.ఓబులు

**ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త :** బకాయి గ్రాట్యూటీ, పెండింగ్ జీతాలు అడిగితే కార్మికుల ను అరెస్టు చేయడం ప్రభుత్వ దౌర్భాగ్య స్థితికి నిదర్శనమని సీఐటీ యు రాష్ట్ర నాయకులు జి.ఓబులు మండిపడ్డారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. శ్రీ సత్య సాయి మంచినీటి సరఫరా కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై గత 16 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తుంటే పామిడి పంపుహౌస్ వద్ద కార్మికులను, సీపీఎం కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేయడం దారుణమని దీన్ని సీఐటీయు తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పనిచేయించుకొని కార్మికులకు గ్రాట్యూటీ ఇవ్వకుండా 572 మంది కార్మిక కుటుంబాలను పండుగల సమయంలోనూ పస్తులుపెట్టి బకాయిలు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డిదని సీయం తన అసమర్థతను ప్రజలమీద, కార్మికులమీద రుద్దుతున్నారని విమర్శించారు. బకాయిలు ఇవ్వలేని ప్రభుత్వాన్ని అరెస్టు చేయలేని పోలీసులు కార్మికులను అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఉద్యమాన్ని పోలీసులతో అణచివేదయం సిగ్గుచేటని అరెస్టుల మీద పెట్టిన శ్రద్ధ ప్రభుత్వం కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంపై చూపాలన్నారు. ప్రభుత్వం ఏంచేసినా సమ్మె కొనసాగుతుందని జి.ఓబులు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈసారి కూడా రాష్ట్రానికి మట్టి, నీరేనా..!

- ప్రధాని మోదీ పర్యటనతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు
- మోదీ వేషధారణతో ఉరవకొండలో సీపీఐ వినూత్న నిరసన



సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన వినూత్న ప్రదర్శన దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాత వార్త :** ప్రధాన మంత్రి మోదీ ఈసారి కూడా రాష్ట్రానికి మట్టి, నీరు మాత్రమే ఇవ్వడానికి వచ్చారని ఆయన పర్యటనతో ఒరిగిందేమీ లేదని ఇచ్చినమాటను నిలబెట్టుకోలేని ఆయనకు రాష్ట్రంలో పర్యటించే హక్కే లేదని సీపీఐ పార్టీ మండిపడింది. మోదీ పర్యటనను నిరశిస్తూ సీపీఐ శ్రేణులు శనివార ం రెండోరోజు ఉరవకొండలో వినూత్న నిరసన చేపట్టారు. మోదీ వేషధారణలో ఒక చేత్తో మట్టి, మరో చేత్తో నీటి కుండలను చేతబట్టి పట్టణంలో ప్రదర్శన నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహం కూడలిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ తాలుకా కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి వన్నూరుసాబ్, మండల కార్యదర్శి తలారి మల్లి తదితరులు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు చేయకుండా మోదీ 5 కోట్ల మంది ఆంధ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, అదానీలకు కట్టబెట్టి లబ్ధిపొందుతున్నారని ఆంధ్రులు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును సైతం ప్రైవేటు పరం చేయడం దారుణమన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి సాయం చేయడంమాని ఉన్నవాటిని అమ్మేస్తున్నారని మోదీ చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో పోరాడి హక్కులను సాధించుకుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుల్తాన్, రజాక్ షేక్, చెన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 15లోపే అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అడ్మిషన్లు

**-యూనివర్సిటీ అభ్యాసక సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ హెచ్.శివశంకర్**

**ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త :** అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2022-23 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు, ట్యూషన్ ఫీజు చెల్లించడానికి ఈనెల 15నే చివర తేదీగా నిర్ణయించడం జరిగిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని యూనివర్సిటీ అభ్యాసక సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ హెచ్.శివశంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇక గడువు పొడిగించే అవకాశం లేదని స్పష్టం చేసిన ఆయన డిగ్రీ, పీజీ డిప్లొమాలు, సర్టిఫికేట్ కోర్సులన్నింటికి ఇదే తుది గడువని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సర్టిఫికేట్ల పరిశీలన, ఫీజు చెల్లింపులు పూర్తి చేయాలన్నారు. కొందరు విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసి సరిపెట్టుకున్నారని ప్రతి విద్యార్థి సర్టిఫికేట్లు పరిశీలన చేయించుకోకపోవడంతోపాటు ఫీజు చెల్లిస్తేనే అడ్మిషన్ తీసుకున్నట్లు అవుతుందని వివరించారు. ఫీజు చెల్లించకపోతే దరఖాస్తు చేసినా వృధా అన్నారు. ఏ కోర్సుకు దరఖాస్తు చేసిన విద్యార్థులైనా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏ అభ్యాసక సహాయ కేంద్రాల్లోనైనా సర్టిఫికేట్లు పరిశీలన చేయించుకోవచ్చని తెలిపారు. పోస్టు గ్రాడ్యుయేషన్ లేని అభ్యాసక సహాయ కేంద్రాల్లో కూడా సర్టిఫికేట్ల పరిశీలన చేయించుకోవచ్చన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇప్పటికే తరగతులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నంబర్ 73829 29762కు సంప్రదించాలన్నారు.

**16న బీఈడీ స్పాట్ అడ్మిషన్లు :** ఈనెల 16న బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ (స్పెషల్ ఎడ్యుకేషన్) స్పాట్ అడ్మిషన్లు హైదరాబాద్‌లోని యూనివర్సిటీ ప్రాంగణంలో జరుగుతాయని కో ఆర్డినేటర్ హెచ్.శివశంకర్ తెలిపారు. ఇప్పటికే అడ్మిషన్లు జరగ్గా 53 ఖాళీలు ఉన్నాయని స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ద్వారా వాటిని భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అదేరోజు ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు స్లైడింగ్ అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థులు మరో ప్రోగ్రాం సెంటర్‌కు మారదలచుకుంటే స్లైడింగ్ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ర్యాంకు, రిజర్వేషన్ ఆధారంగా అర్హతవున్న వారికి స్లైడింగ్ అవకాశం ఉంటుందని వివరించారు.

## కలియుగ వెంకటేశ్వరుని దర్శనానికి తరలిన పాదయాత్ర భక్తులు



తిరుమలకు బయల్దేరి వెళ్లిన భక్తులకు జెండా ఊపిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**మడకశిర టౌన్, నవంబర్ 12 ప్రభాత వార్త :** కలియుగ శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోవడానికి మడకశిర నుంచి భక్తులు పాదయాత్ర ద్వారా శనివారం తరలి వెళ్లారు. దాదాపు 30 మంది భక్తులు మడకశిర పట్టణంలో వెలసిన వెంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. అనంతరం పాదయాత్రతో వెళ్తున్న భక్తులను అర్చకులు వారి యాత్ర విజయవంతమై స్వామివారి దర్శనం శీఘ్రంగా లభించాలని ఆశీర్వదించారు. ఈ పాదయాత్రను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జెండా ఊపి ప్రారంభించారు. భక్తులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా వీరికి అండగాఉండాలన్నారు. వారి కోరికలు నెరవేర్చాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మనోహర్, కౌన్సిలర్ ఉమాశంకర్, తిమ్మరాజు, పాదయాత్ర భక్త బృందం అధ్యక్షుడు సతీష్, లోకేష్ , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల ద్రోహి సీఎం జగన్..

**- జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్**



వైకాపా ప్రభుత్వంపై నిరసన తెలుపుతున్న మైనార్టీ నాయకులు

**మడకశిర టౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త :** ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రెసిడెంట్ మౌలానా ముస్తాక్ అహ్మద్‌ను అరెస్టు చేయడాన్ని తేదేపా పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలను ద్రోహం చేసిన మైనార్టీలద్రోహి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని శ్రీసత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్ విమర్శించారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం వచ్చిన మూడు సంవత్సరాలు గడుస్తున్న ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం న్ని విధాలా ద్రోహం చేసిందన్నారు. రాష్ట్ర ముస్లింమైనార్టీ ప్రెసిడెంట్ మౌలానా ముస్తాక్ అహ్మద్‌ను వెంటనే విడుదలచేయాలని ఆయన డిమాండ్ చేశారు. మైనార్టీలకు దుల్హాన్ పథకంతోపాటు అనేక పథకాలకు నిధులు కేటాయించకుండా మైనార్టీలను ప్రభుత్వం దారుణంగా మోసగించిందన్నారు. వైసీపీప్రభుత్వం మైనార్టీలకు కల్లిబుల్లి మాటలు చెప్పి గెలిచిన తర్వాత మైనార్టీలను నట్టేట ముంచిందన్నారు. రాబోయే ఎన్నికల్లో మా ముస్లిం మైనార్టీ లందరూ ఏకమై వైసీపీ ప్రభుత్వంకు ఓటు ద్వారా సమాధిని కట్టడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ స్టేట్ సెల్ కార్యదర్శి హుజూర్ బాషా, పెనుకొండ మైనార్టీ అధ్యక్షులు రియాజ్, పార్లమెంట్ కార్యదర్శి షౌకత్, పార్లమెంట్ ప్రెసిడెంట్ అత్తర్ ఖాదర్, మైనార్టీ నాయకులు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 106 కేసులు పరిష్కారం

**రామగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త**

రామగిరి పోలీస్ స్టేషన్‌పరిధిలో లోక్ అదాలత్‌లో 106 కేసులు పరిష్కారమైనట్లు ఎస్ఐ జనార్ధన్‌నాయుడు తెలిపారు. శనివారం ధర్మవరం కోర్టులో 72 ఐపిసి కేసులు, 34 పిట్టికేసులు పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో తిరిగికేసులు గల వారిని చైతన్యపరిచి రాజీమార్గంలో వెళ్లాలని, వారికి అవగాహన కల్పించడంతో ఈ కేసులు పరిష్కారమయ్యాయన్నారు.

## జగనన్న ఇల్లు నిర్మాణం అంతా బూటకమే



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న జనసైనికులు

**మడకశిర టౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త :** ప్రభుత్వం నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని మడకశిర మండల అధ్యక్షులు శివాజీతో పాటు జనసేన నాయకులు ఆరోపించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఏసి సభ్యులు చిలకం మధుసూధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు టిసి వరున్, హిందూపురం ఇన్‌చార్జ్ ఉమేష్ పిలుపు మేరకు శనివారం పట్టణంలోని శివపురంలో గల జగనన్న కాలనీలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ తప్పుదారి పట్టిస్తోందన్నారు. జగనన్న నిర్మాణం పేరుతో ప్రజలను మోసం చేసిందని గొప్పగా మడకశిర నియోజకవర్గంలో వందల ఇళ్లనిర్మాణం చేపట్టామనిచెబుతూ ఎక్కడ కూడా సరైన రహదారులు గానీ, విద్యుత్ సౌకర్యం గానీ డ్రైనేజీ వ్యవస్థ కానీ లేదని వర్షాలు పడితే మోకాళ్లలోతు మునిగిపోయే ప్రాంతంలో జనసంచారం లేనిచోట ఇల్లుకేటాయించారని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్వలాభం కోసం వినియోగించుకున్నారని వారు మండిపడ్డారు. రాష్ట్రప్రజలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయా..? ఎప్పుడు జనసేనానిపవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేద్దామా అన్న ఆత్రుతతో ఉన్నారని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు శివాజీ, పట్టణం కమిటీ అధ్యక్షులు యశ్వంత్, శ్రీనివాసులు, ఉమార్, పవన్‌కళ్యాణ్, హరి, సభ్యులు నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## వైఎన్ హాసకోటె చంద్ర ఆగ్రో సెంటర్‌పై వ్యవసాయ అధికారుల దాడులు



ప్రభుత్వ అనుమతి లేని కంపెనీల రసాయనిక ఎరువులను, మందులను పరిశీలిస్తున్న పుట్ట రంగప్ప

**పావగడ, నవంబర్ 12 ప్రభాతవార్త :** పావగడ తాలూకాలోని వైఎన్ హాసకోటెలోని చంద్ర ఆగ్రో సెంటర్‌పై వ్యవసాయ అధికారులు దాడులు నిర్వహించారు. జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ పుట్ట రంగప్ప ఓ పత్రిక ప్రకటనలో వైయస్ హాసకోటె చంద్ర ఆగ్రో సెంటర్‌లో ప్రభుత్వ అనుమతి లేని కంపెనీలకు సంబంధించిన విత్తనాలను, రసాయనిక ఎరువులను, క్రిమి సంహారక మందులను అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో వాటిని పరిశీలించి సీజ్ చేసినట్లు తెలిపారు. దుకాణాదారులకు నోటీసులను ఇచ్చినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. షషుద్ ఉన్నీసా, ఆత్మ సిబ్బంది చెన్నకేశవులు ఉన్నారు.

## అండగాఉంటాం.. అధైర్య పడొద్దు

**- ఎమ్మెల్సీ అభ్యర్థి రాంభూపాల్‌రెడ్డి**



సవితను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి

**పెనుకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త :** అండగాఉంటాం.. అధైర్య పడొద్దు అంటూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంభూపాల్‌రెడ్డి సవితకు ధైర్యంచెప్పారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మపై 6 రోజుల క్రితం సిబిఐ అధికారులు సోదాలు నిర్వహజంచిన నేపథ్యంలో శనివారం పట్టణంలోని కవిత స్వగృహానికి ఆయన వచ్చారు. ఇలాంటి తాటాకు చప్పులకు భయపడొద్దని ఆమెకు మనోధైర్యాన్ని నింపారు. అదే విధంగా గోరంట్ల మండలం, ఇతర పంచాయితీలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సవిత సగృహానికి చేరుకుని ఆమెకు మనోధైర్యం నింపారు. కానీ పరామర్శించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ భోజన ఏర్పాట్లు చేశారు.

## నేడు పేరూరులో ఉచిత వైద్య శిభిరం

**రామగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త :** మండలంలోని పేరూరులోనిప్రాథమిక పాఠశాలలో ఆదివారం అనంతపురంకు చెందిన ఆమరావతి ఆసుపత్రి వారి సహకారంతో వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచు సరస్వతి రాజేష్ శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఉదయం పదిగంటలకు ప్రారంభమయ్యే ఈ వైద్య శిభిరంలో అన్ని రోగాలకు సంబంధించి వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిభిరానికి హాజరయ్యే వారు వారి ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని, ఆదే విధంగా పరీక్షల అనంతరం మందుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పరీక్షల అనంతరం వ్యాధి లక్షణాలు తీవ్రంగా ఉండటంతో రోగులను ఆసుపత్రికి రెఫర్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## పాదయాత్రలో పాల్గొందాం.. రైతు బంధువు కోసం పోరాడుదం

**రామగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త :** పేదల కోసం అనునిత్యం పోరాటాలు సాగించిన పరిటాల శ్రీరాములయ్య కోడలుగా, పేదల పాలిట పెన్నిధి, బడుగు బలహీన,మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి, మాజీ మంత్రిస్వర్గీయ పరిటాల రవీంద్ర సతీమణి, రాప్తాడు రుద్రమదేవి, మాజీ మంత్రి పెద్దమ్మపరిటాల సునీత తలపెట్టిన రైతు కోసం తెలుగు దేశం కార్యక్రమంలో భాగంగా నేడు (13న) ఉదయం 8 గంటలకు రామగిరి మండలం, గరిమేకలపల్లిగ్రామం నుంచి 18 కిలోమీటర్లుసాగుతూ, చివరికి ఈ వైసిపి ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయం గురించి పేరూరులో గల భారతరాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించు కార్యక్రమం ఉన్న విషయం మనందరికీ తెలిసిందే. కావున మన రామగిరి మండలంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు, తెలుగుయువ నాయకులు, కార్యకర్తలు కూడా పెద్దఎత్తున పాల్గొని, పెద్దమ్మ చెబుతున్న మహా పాదయాత్రలో మీరు కూడా భాగస్వాములు అవుదురని కోరారు.

## ఉచిత బియ్యం పంపిణీ చేయరు

**అగళి, నవంబర్ 12 ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం కరోనాదృష్ట్యా అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగారేషన్ కార్డులు ఉన్నవారు ఉపాధిలేక గత రెండేళ్లపాటు ఇబ్బందులు పడ్డారని వారు పేదలకష్టాన్ని దృష్టిలోఉంచుకుని కేంద్రప్రభుత్వం పిఎం గరీబ్ కళ్యాణ్‌యోజన పథకం కింద ఉచిత బియ్యాన్ని అందజేసింది. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నెలలపాటు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేయడం నిలిపివేసింది. మళ్లీప్రతిపక్షాలు ముఖ్యంగా బిజెపి ఉచిత బియ్యాన్ని పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేయడం, కేంద్రప్రభుత్వం కేటాయించిన ఉచిత బియ్యాన్ని డీలర్లకు కమిషన్ ఇవ్వాలన్న నెపంతో వాటిని పంపిణీ చేయడంనిలిపి వేయడంతో రాష్ట్ర బిజెపి నాయకులు కేంద్రప్రభుత్వానికి విషయం తెలియజేయడంతో కేంద్రప్రభుత్వం మళ్లీ బియ్యం ఇవ్వడానికి నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వంకూడాబియ్యం పంపిణీ చేయడానికి సంసిద్దత వ్యక్తంచేసింది కానీ, ఇంత వరకు బియ్యం సరఫరా కాకపోవడంతో పేదలకు ఉచిత బియ్యం అందలేదు. ఫలితంగా పేదలు ఇబ్బందులుపడుతున్నారు. 19వ తేది నుంచి ఉచిత బియ్యాన్ని పేదలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కూడానిర్ణయించింది. ఆ మేరకు ఉచిత బియ్యాన్ని సత్వరమే పంపిణీ చేయాలని సీనియర్ బిజెపి నాయకులు వీరచిక్కప్ప డిమాండ్ చేశారు.

## ఓటు హక్కుకు 2767 దరఖాస్తులు

**గుత్తి, నవంబర్ 12 ప్రభాతవార్త**

త్వరలో జరగనున్న పశ్చిమరాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నిక సందర్భంగా 2767 మంది పట్టభద్రులు దరఖాస్తులు చేసుకున్నారని రెవెన్యూ అధికారులు తెలిపారు. వాటిలో 634 అర్హులుగా పరిగణించగా మిగిలినవి పరిశీలనలో వున్నాయన్నారు. కాగా నెల 17న తొలి ఓటరు ముసాయిదా జాబితా వెలువడనుంది.

## జగనన్న ఇళ్లు-పేద ప్రజల కన్నీళ్లు

-జగనన్న కాలనీల బాధితుల తరుపున జనసేన గళం



కరపత్రాలను ప్రదర్శిస్తున్న జనసేన నాయకులు

**పెనుకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త :** జగనన్న ఇళ్లుపేదలందరికీ కన్నీళ్లుమొదటి రోజులోభాగంగా పెనుకొండనగర పంచాయితీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేనపట్టణ అధ్యక్షులు లోకేష్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డిల సూచనల మేరకు మొదటి రోజు నగర పంచాయితీ పరిధిలోని జగనన్న కాలనీలని సందర్శించామన్నారు. ప్రభుత్వం జగనన్న ఇల్లు మంజూరయ్యే మూడున్నర ఏళ్ల పూర్తయిన ప్రభుత్వం లబ్దిదారులకు వాటిని అప్పగించలేదన్నారు. జగనన్న కాలనీలంటూ ప్రజలను మభ్యపెట్టేప్రయత్నాన్ని క్షేత్రస్థాయిలో ఎండగట్టేందుకు ఈ కార్యక్రమంచేపట్టామన్నారు. గృహ నిర్మాణపథకాలు జగనన్న కాలనీలో సముదాయాలను సందర్శించి అవి ఏయే దశల్లో ఉన్నాయో పరిశీలించామన్నారు. ఆయా కాలనీలో విస్తృతంగా పర్యటించి లబ్దిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ప్రతిఅంశాన్ని జగనన్నకాలనీలో తిష్టవేసే ప్రతి సమస్యపై జనసేన ప్రజలదృష్టికి తీసుకొచ్చి అవిపరిష్కారం అయ్యేవరకు ప్రభుత్వంపై జనసేన పార్టీ పోరాటం చేస్తుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేస్, శ్రీనివాస్, రమేష్, తరుణ్ హర్షవర్దన్, నగేష్, వీరమహిళలు శ్రీదేవి, పద్మావతి నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం - ఏ.ఓంకార్



కక్షిదారులతో మాట్లాడుతున్న జడ్జి ఏ.ఓంకార్

**మడకశిర నవంబర్ 12 ప్రభాతవార్త;** స్థానిక కోర్టు ఆవరణంలో శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా ఇంఛార్జ్ జడ్జి ఏ.ఓంకార్ లోక్ అదాలత్‌లో ఈశనివారం ఎన్ఎల్‌పి 300 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. అందులో 11 బ్యాంక్‌కేసులనుండి రూపాయలు 14,44,500లు, క్రిమినల్ కేసులు 95 నుండి రూపాయలు 88,800లు, ఎస్‌టీసి కేసులు 191నుండి2,24,200లు, ఎంసి1కేసు, సివిల్‌కేసులు 2నుండి 3,00,000లు జరిమానా విధించినట్లు ఇంఛార్జ్ జడ్జి ఏ.ఓంకార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, లాయర్లు, కోర్టు సిబ్బంది హాజరయ్యారు.

## మోడి పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్షపార్టీల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్షపార్టీల నాయకులు

**గుంతకల్లు టౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడి రాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు శనివారం స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద నిరసన వ్యక్తం చేస్తూ గోబ్యాక్ మోడి అంటూ నినదించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.శ్రీనివాసులు, సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసి డివిజన్ కార్యదర్శి బి.సురేష్, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రసా వ్యామి మాట్లాడుతూ ప్రధానమంత్రి విభజన హామీలు అమలు చేయకుండా ఆంధ్రప్రదేశ్‌పై వివక్షత చూపుతున్నారని విమర్శించారు. రైల్వేజోన్, ప్రత్యేక హోదాతో పాటు కడప ఉక్కు, పోలవరంకు నిధులు, సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణంకు విడుదల చేయాలని తదితర డిమాండ్లపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజినేయులు, గోపి, రాముర్ాయల్, మురళీకృష్ణ, రఘునాథరెడ్డి, జిలాన్, సత్తార్, ఈశ్వరయ్య, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి



సమావేశంలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 12 ప్రభాతవార్త :** ఉపాధి లేకుండా జీవనం కష్టమవుతున్న పట్టణ పరిధిలోని కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదలకు 200 రోజులు పనులు కల్పించాలని అదేవిధంగా పనికి తగ్గ కూలి ఇవ్వాలన్న కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద రైతులకు 5 ఎకరాల భూమి పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిర్మల, మల్లికార్జున, సంగీత్‌నాయక్, మద్దిలేటి, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎంపిక జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా మద్దిలేటి, మున్నీలతో పాటు కమిటీ ఏర్పాటైంది.

## మెగాలోక్‌అదాలత్ - 810 కేసులు పరిష్కారం



లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 12 ప్రభాతవార్త :** పట్టణంలోని అదనపు జిల్లా జడ్జి కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన మెగాలోక్‌అదాలత్‌లో 810 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా ఆయా కేసుల్లో బాధితులకు 2 కోట్ల 10 వేల రూపాయల మేర నష్టపరిహారం ఇప్పించారు. ఎడిజె కపర్ది ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రమాద సంఘటనకు సంబంధించి 21 కేసుల్లో కోటి 30 లక్షల రూపాయల పరిహారం ఇప్పించారు. అదేవిధంగా జరిమానాకు సంబంధించి 400 కేసులు, తగాదాలకు సంబందించి 200 కేసులు, సివిల్ 50, భరణం కేసులు 27, తదితర కేసులు పరిష్కారమయ్యాయి. ఈ కార్య క్రమంలో సీనియర్ సివిల్ జడ్జి తేజోవతి, జెఎఫ్‌సిఎం దీప్తి, మనోహర్, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ వారోత్సవాలను జయప్రదం చేయండి



విలేఖరుల మాట్లాడుతున్న లైబ్రేరియన్ వై.ప్రతాప్‌రెడ్డి

**ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త :** ఈనెల 14వ తేదీ నుండి 20 వరకు జరిగే 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని ఉరవకొండ శాఖా గ్రంధాలయ అధికారి వై.ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు ఎల్.ఎం.ఉమా మోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ ఆదేశాల మేరకు శాఖా గ్రంధాలయంలో 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంధాలయ ఉద్యమ నాయకుల సంస్మరణ, 17న రచయితల సందేశాలు, 18న విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు, 19న మహిళా సాధికారతపై అవగాహన, 20న డిజిటల్ గ్రంధాలయంపై అవగాహన ముగింపు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. గ్రంధాలయాలు సమాజాభివృద్ధిలో అంతర్భాగమని గ్రంధాలయాలను అన్ని తరగతుల వారు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## సిమెంట్ రోడ్డు పనులు పరిశీలించిన మేయర్ వసీం



రోడ్డుపనులను పరిశీలిస్తున్న మేయర్

**అనంతపురం, నవంబర్ 12 ప్రభాతవార్త**

నగరంలోని 35వ డివిజన్ పరిధిలో రూ.18 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిమెంట్ రోడ్డు పనులను శనివారం నగర మేయర్ మహ్మద్ వసీం పరిశీలించారు. పనులు వేగవంతంగా నాణ్యతతో పూర్త చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మహ్మద్ వసీం మాట్లాడుతూ.. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సహాయంతో నగరంలోని ప్రధాన రోడ్లతోపాటు అంతర్గత రహదారులు అభివృద్ధికి అధజక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు సైఫుల్లా బేగ్, బాబా ఫక్రుద్దీన్, నాయకులు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, ఖాజా, డీఈ రాంప్రసాద్‌రెడ్డితోపాటు పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగి మృతి పట్ల మేయర్ సంతాపం



నివాళులు అర్పిస్తున్న మేయర్ వసీం

**అనంతపురం, నవంబర్ 12 ప్రభాతవార్త**

నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం పరిధిలోని ఎలక్ట్రికల్ విభాగంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న రాఘవేంద్ర అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నగర మేయర్ వసీం శనివారం మృతుని నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. మేయర్ వెంట కార్పోరేటర్లు శ్రీనివాసులు, సైఫుల్లా బేగ్, మల్లికార్జు, బాబాఫకృద్దీన్, వైసిపి నాయకులు ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఎం పాదయాత్ర



ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సిపిఎం నేతలు

**అనంతపురం, నవంబర్ 12 ప్రభాతవార్త**

సీపీఎం నగర న్యూ కమిటీ రెండో రోజు పాదయాత్ర రుద్రంపేట సమీప వంక బ్రిడ్జి దగ్గర ప్రారంభమై చంద్రబాబు కాలనీ, పంతులు కాలనీ, ఆర్‌వైఎఫ్ కాలనీ, సైఫుల్లా కాలనీ మీదుగా చైతన్యకాలనీలో ముగిసింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లాప్రధాన కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ.. ప్రజలకు అసౌకర్యంగాఉన్న రుద్రంపట నడిమివంక బ్రిడ్జిని సత్వరమే పూర్తి చేయాలని, 38 అడుగులు ఉన్న నడిమి వంకను కొందరు రాజకీయ నాయకులు ఆక్రమించడం వల్ల పది అడుగులకు చేరుకుందన్నారు. కావున ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి నడిమి వంక ఆక్రమణలను అరికట్టి వదల్పు చేయాలని డిమాండ్ చేశారు. వరదల వల్లనష్టపోయిన కుటుంబాలకు 2వేలు నష్ట పరిహారం చెల్లించి ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు చేతులు దులపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర న్యూ కమిటీ కార్యవర్గ సభ్యులు గోపాల్, ఇర్ఫాన్ కమిటీ సభ్యులు ఓబులేసు, మనోహర్, సురేంద్ర, లక్ష్మినారాయణ, రామాంజినమ్మ, లతీష్ ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శిలు ఆజాం, ఆది, గఫోర్ సిఐటియు నగర అధ్యక్షులు గుర్రాజు, గౌస్, కెవిపిఎస్ నాయకులు అక్కుల్ప, ఐద్వా నాయకులు అరుణమ్మ, ప్రజా నాట్యమండలి నాయకులు కృష్ణవేణి, ప్రజాశక్తి నగర్ శాఖ కార్యదర్శి శీనా, పెరుగు గోపాల్, ఆటో యూనియన్ నాయకులు ప్రజా శక్తి నగర్ పార్టీ సభ్యులు ఇతరులు ఈ పాదయాత్రలో పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కడుపునొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్య

**ఆత్మకూరు నవంబర్ 12 ప్రభాతవార్త**



రాజు మృతదేహం

మండల పరిధిలోని మదిగుబ్బ గ్రామానికి చెందిన రాజు (24)సం,అనే యువకుడు శనివారం కడుపు నొప్పి తాళలేక ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందాడని పోలీసులు తెలిపారు.స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలు మేరకు మదిగుబ్బకు చెందిన చెర్లోపల్లి రాజన్న కుమారుడు రాజు కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడేవాడన్నారు. శుక్రవారం రాత్రి వేరుశెనగ పంటకు కాపలాగా వెళ్లిదని, తెల్లవారుజామున ఇంటికి వచ్చి కడుపునొప్పిగా ఉందని ఇంట్లో తలుపులు వేసుకొని పడుకున్నాడు. తెల్లవారిన నిద్రలేవకపోవ డంతో అనుమానం వచ్చి తలుపులు తెరచి చూడగా ఇంట్లో ఉరివేసుకుని చనిపోయాడని తెలియజేశారు. ఎస్ఐ శ్రీనివాసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు జిల్లా ఆసుపత్రికు తరలించి కేసు దర్యాప్తు చేస్తామన్నారు.

## బైపాస్ రోడ్డు వద్ద ఆటో,లారీ ఢీ

**ఆత్మకూరు నవంబర్ 12 ప్రభాతవార్త**



ప్రమాదంలో గాయపడిన వారు

ఆత్మకూరుకు సమీపాన గల బైపాసు రోడ్డు వద్ద లారీ,ఆటో ఢీకొన్నడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయని పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాలు మేరకు బైపాసు రోడ్డు వద్ద జరిగిన ఆటో,లారీ ఢీకొన్న ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న కళ్యాణదుర్గం మండలం మల్లిపల్లి గ్రామానికి చెందిన కిషోర్,హరికృష్ణకు కాలు,చేతులు విరిగాపోయాయి, ఆత్మకూరు మండలం పి,సిద్దరాంపురం గ్రామానికి చెందిన సతీష్ తలకు తీవ్రగాయాలైనయన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలించామన్నారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

**గార్లదిన్నె, నవంబర్ 12 ప్రభాతవార్త**

గార్లదిన్నె శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం గార్లదిన్నె గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన టీడీపీ కార్యకర్తరామస్వామి కుటుంబ సభ్యులకు శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి 10వేలు కుటుంబ సభ్యలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె మండలకన్వీనర్ పాండు, తెలుగు రైతు మండల అధ్యక్షులు కొణిదల రామకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు రామాంజినేయులు, బుల్లె ఈశ్వరయ్య, కొర్రపాటి శ్రీనివాసులు భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం చేస్తున్న ముంటిమడుగు కేశవరెడ్డి

## పివికెకెలో ఘనంగా ఫ్రెషర్స్‌డే




ఫ్రెషర్స్‌డే కార్యక్రమంలోని దృశ్యాలు

**అనంతపురం, నవంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో**

స్థానిక రుద్రం పేట వద్దగల పివికెకె ఐటి డిప్లమో కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పుకుతూ రెండవ సంవత్సరం విద్యార్థులు ఘనంగా ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.సుజాత, శ్రీబాలాజీ విద్యా సంస్థల అధినేత పల్లె రఘునాథరెడ్డి, కళాశాల ఛైర్మన్ పల్లె వెంకట క్రిష్ణ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ సాంకేతిక విజ్ఞాన వంతులలో ప్రతి నలుగురిలో ఒకరు భారతీయులు, వారిలో కూడా ఎక్కువగా తెలుగు వారు ఉన్నారని తెలిపారు. కియా పరిశ్రమ ద్వారా ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని తెలిపారు. విద్యార్థుల ఆలోచన విధానం అనేదిఎల్లప్పుడూ అసాధ్యమని భావించకుండా కష్టపడితే విజయాలతో గొప్ప స్థాయికి ఎదుగుతారు అని తెలిపారు. కళాశాల ఛైర్మన్ డా.పల్లె వెంకట క్రిష్ణ కిషోర్ మాట్లాడుతూ.. మనం గొప్ప స్థాయిలో ఉండటానికి కారణమైన గురువులను గౌరవించాలి. విద్యార్థులు విద్యతోపాటు నైపుణ్యాభివృద్ధిని అలవర్చుకోవాలని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.పి.సుజాత మాట్లాడుతూ.. విద్యార్థులు తెలుసుకోవాల్సిన విషయం ఏమనగా విద్యతోపాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని తెలిపారు. డిప్లమా కళాశాల ప్రిన్సిపాల్ జియన్ఎస్ వైభవ్ మాట్లాడుతూ.. పివికెకె ఐటి డిప్లమో కళాశాల స్థాపించిన 9 సంవత్సరాలకే రాయలసీమలోనే ఉత్తమ కళాశాలగా పేరు పొందిందని తెలిపారు. తల్లిదండ్రులను పూజించాలని, స్త్రీలను గౌరవించాలని తెలిపారు. పరీక్షా ఫలితాలలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధించారని చెప్పారు. ఇలాగే భవిష్యత్తులో గొప్ప విజయాలని అధిరోహించాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పరీక్ష ఫలితాలలో ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడంతో పాటు ఉపాధ్యాయులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డా.వి.సంతోష్‌కుమార్‌రెడ్డి, డిప్లమో కళాశాల ఎగ్జామ్ సెక్షన్ ఇన్‌చార్జ్ బి.హరిప్రసాద్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్లు - పేదలందరికీ కన్నీళ్లు



నిరసన తెలుపుతున్న జనసేన నాయకులు

**నార్పల రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త**

ప్రభుత్వం వెంటనే ఇళ్ల నిర్మాణం చేపట్టి అర్హులైన పేదలందరికి ఇవ్వాలని జనసేన పార్టీ శింగనమల నియోజకవర్గం నాయకులు కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు నార్పల మండల కేంద్రంలో జగనన్న ఇళ్లు పేద ప్రజలకు కన్నీళ్లు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వారు మండల కేంద్రంలోని జగనన్న కాలనీలను సందర్శించి జగనన్న మోసం అనే ప్లకార్డులు చేతబూని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో భాగంగా ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చకుండా కల్లిబొల్లి కబుర్లు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. నవరత్నాల్లో భాగమైన జగనన్న ఇళ్ల పథకాన్ని కేవలం ప్రచారం కోసం మాత్రమే వాడుతున్నారని క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా వుందని ఆరోపించారు. నార్పల మండల కేంద్రంలోని జగనన్న కాలనీలను సందర్శించామని అందులో పిచ్చిమొక్కలు, కంపచెట్లు దర్శనమిస్తున్నాయే తప్పా ప్రభుత్వం ఎక్కడ కూడా ఒక్క ఇటుక పేర్చినట్లు ఆనవాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఇళ్ల నిర్మాణం చేపట్టి పేద ప్రజలకు పంచాలని లేని పక్షంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుపాకుల భాస్కర్, ప్రదీప్, రామయ్య, గిరీష్, కళ్యాణ్, నాగేష్, విజయ్, బాబా, రాము, తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన బండారు శ్రావణిశ్రీ

**నార్పల రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండలంలోని దుగ్గుమర్రి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త విజయ్ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ గ్రామానికి చేరుకుని విజయ్ భౌతికదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్లు కొరకు పేదల ఎదురు చూపు



కరపత్రాలు ప్రదర్శిస్తున్న జనసేన నాయకులు

**శింగనమల, నవంబర్ 12 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఇళ్లు మంజూరు కొరకు పేదలు ఎదురు చూస్తున్నారని జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ తోట ఓబులేసు, పేర్కొన్నారు. శనివారం జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగా జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆదేశాల మేరకు శింగనమల నియోజకవర్గం, మండలంలోని కల్లుమడి, తరిమెల గ్రామాల్లోజగనన్న కాలనీలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటిపట్టాలు మంజూరుచేసి రెండు సంవత్సరాలు అవుతున్నా ఇంత వరకు గృహాలను మంజూరు చేయలేదని ఇంటిపట్టాలు మంజూరు చేసిన చోట విపరీతమైనచెట్లు పెరిగి అధ్వానంగా కనిపిస్తోందని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పేదప్రజలకు ప్రభుత్వ గృహాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు బిందెల సాయి శంకర్, శేషు, రాము, మల్లేష్, మధు, మాధవ, తోట రామ్మోహన్, గజేంద్రనాయక్, నరసింహా, గంగాధర్, తోట మధు, సంతోష్, గంగాధర పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ ప్రారంభం

**శింగనమల, నవంబర్ 12 ప్రభాతవార్త**

మండల వ్యాప్తగా ఉపాధిహామీ పనులు పంచాయితీ రాజ్ అటవీ శాఖ సర్వశిక్ష అభియాన్‌లో సామాజిక తనిఖీ ప్రారంభమైనట్లు ఎంపిడిఓ నిర్మలాకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ 12వ తేది శనివారం, ఆదివారం కార్యాలయంలో రికార్డుల తనిఖీ అనంతరం మండల వ్యాప్తంగా సామాజిక తనిఖీ నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ఇందులో ఆరుగురు డిస్ట్రిక్ట్ రీసోర్స్ పర్సన్, ఒకరు స్టేట్ రీసోర్స్ పర్సన్ పాల్గొనన్నుట్లు ఆమె పేర్కొన్నారు.



ఎంపిడిఓ నిర్మలాకుమారి

## అంతరాష్ట్ర దొంగ అరెస్టు

**- రూ.14.50 లక్షల విలువ చేసే 18 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త**



నిందితున్ని, స్వాధీనం చేసుకున్న వాహనాలను చూపుతున్న పోలీసులు

ద్విచక్ర వాహనాలను సులువుగా దొంగలించే అంతరాష్ట్ర దొంగ (కుప్పం మల్లికార్జున (36), లక్కిరెడ్డపల్లి మండల కేంద్రం కడప జిల్లా) ను అనంతపురం శ్రీ టౌన్‌పోలీసులు అరెస్టు చేశారు. ఇతని నుంచి రూ.14.50 లక్షల విలువ చేసే 18 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్‌పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు అనంతపురం డిఎస్పీ జి.ప్రసాదరెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. నకిలీ తాళాల సహాయంతో ద్విచక్ర వాహనాలు సులువుగా ఎత్తుకెళ్లాడు. ప్రధానంగా ఆర్టిసి బస్టాండ్ల వద్ద పార్కు చేసిన వాహనాలను టార్గెట్ చేసి చోరీచేయడం రివాజుగా పెట్టుకున్నాడు. తాగుడు, తదితర వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలని దొంగగామారినట్లు విచారణలో వెల్లడైంది. ఇలా.. అనంతపురం, చిత్తూరు, కడప, జమ్మలమడుగు, తాడిపత్రి, ప్రొద్దుటూరు, కర్నూలు, పీలేరు, ఆళ్లగడ్డ బస్టాండ్‌లలోపార్కింగ్ చేసిన మోటార్ సైకిల్స్‌ను దొంగతనం చేసి వాటిని స్థానిక రాంబో అపార్ట్‌మెంట్ వెనకాల ఓ పాడుబడిన షెడ్డులో ఉంచాడు.

డిఎస్పీ జి.ప్రసాదరెడ్డి పర్యవేక్షణలో శ్రీ టౌన్ సిఐ కత్తి శ్రీనివాసులు, ఎస్సైలు రంగడు యాదవ్, వలీ బాషాల ఆధ్వర్యంలో ఎఎస్ఐ లోకనాథ్‌చౌదరి, హెచ్‌సిఎస్ శివయ్య, శ్రీధర్, కానిస్టేబుళ్లు మహేష్, శ్రీనివాసులు నాయక్, రమణ, నరేష్, నాగేంద్ర, రాజేంద్ర, చంద్రశేఖర్, ధనుంజయలు, హోంగార్డులు రవి, లింగమయ్యలు బృందంగా ఏర్పడి ఇదే పనిలో నిమగ్నమయ్యారు. పక్కా రాబడిన సమాచారం మేరకు ఇతనిని శనివారం అరెస్టు చేశారు. స్థానికంగా ఓ షెడ్డులోదాచిన 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

## బదిలీపై వెళ్తున్న వైద్య సిబ్బందికి సన్మానం



బదిలీపై వెళ్తున్న సిబ్బందిని సన్మానిస్తున్న దృశ్యం

**శింగనమల, నవంబర్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో పనిచేస్తున్న డాక్టర్ అనురాధ, గైనకాలజిస్టు కొత్త చెరువు కమ్యునిటీ హెల్త్ సెంటర్‌కు, డా.జోత్స్న అనస్థిసియా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి, మహిత ఎహెచ్ తాడిపత్రికి వెళ్లారు. వీరి స్థానంలో జనరల్ సర్జన్ డా.రమణానాయక్ శింగనమలకు రావడం జరిగింది. శుక్రవారం బదిలీపై వెళ్తున్న వైద్యసిబ్బందికి సర్జన్ డా.రమణానాయక్, మెడికల్ ఆఫీసర్ రోషన్ నాయక్‌ల ఆధ్వర్యంలో వీరిని శాలువా కప్పి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి వైద్య సిబ్బంది, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు వివిధ రకాల పోటీలు



వివిధ వేషధారణల్లో చిన్నారులు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త**

బాలల దినోత్సవం పురస్కరించుకుని కమలానగర్‌లోని గౌతమి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వేషధారణల్లో చిన్నారులు అలరించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, క్విజ్, చేతిరాత, కలరింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. విజేతలకు 14న బహుమానాలు అందజేయనున్నట్లు కరస్పాండెంట్ బి.రఘునాథరావు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాల స్థలంలో దర్గా నిర్మాణమా..!



బిజెపి నేతలను అడ్డుకుంటున్న పోలీసులు

**అనంతపురం సిటీ, నవంబర్ 12 ప్రభాతవార్త**

ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలో దర్గా ఎలా నిర్మిస్తారని బిజెపి జిల్లాప్రధాన కార్యదర్శి తోట సూర్యప్రకాష్‌రెడ్డి విమర్శించారు. నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని ఆర్ఐఓ కార్యాలయం ఎదుట దర్గానిర్మాణం చేపడుతున్నారని ఆరోపిస్తూ బిజెపి నేతలు టవర్‌క్లాక్ నుంచి జూనియర్‌కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. నిర్మాణ ప్రాంతంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన బిజెపి నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లాప్రధాన కార్యదర్శి తోట సూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఓటు బ్యాంకు కోసం దర్గా నిర్మాణం చేపడుతున్న అధికారులు అడ్డుకవడం లేదని విమర్శించారు. నిన్నటి రోజు అక్రమ కట్టడాన్ని ఆపించినా తిరిగి యదావిధిగా పనులు ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. విద్యార్థుల కోసం కేటాయించిన స్థలాన్ని ఇతరాత్ర వాటికి కేటాయిస్తే అడ్డుకుంటామని వారుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు లలిత్‌కుమార్, రత్నమయ్య, శాంతకుమార్, నాగేంద్ర, దిలీప్, అశోక్‌రెడ్డి, జయలక్ష్మి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులు లేనిదే వాహనాలు తిప్పరాదు

**గాండ్లపెంట, నవంబర్ 12, ప్రభాతవార్త:**

రికార్డులు లేనిదే వాహనాలను రోడ్డుపై తిప్పరాదని ఎస్సై మల్లికార్జునరెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహన చోదకులు తప్పనిసరిగా రికార్డులతోపాటు లైసెన్స్‌లు కలిగి ఉండాలన్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా రహదారిపై వాహనాలను తిప్పినట్లయితే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున ప్రతి ఒక్కరూ రికార్డులు తప్పనిసరిగా పొందాలన్నారు. అంతేకాకుండా పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికుల్ని ఎక్కించుకున్నట్లైతే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. కావున వాహన చోదకులు తప్పనిసరిగా రికార్డులు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమణారెడ్డి, జమీదార్ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మెలోని సత్యసాయి కార్మికుల అరెస్ట్



సమ్మె చేస్తున్న కార్మికులను తీసుకెళ్తున్న పోలీసులు.

**పామిడి, నవంబర్ 12 ప్రభాతవార్త**

సమస్యలను పరిష్కరించాలంటూ గత 16 రోజులుగా శ్రీ సత్యసాయి పంప్‌హౌస్ వద్ద సమ్మె చేస్తున్న కార్మికులను శనివారం పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం డిఈ సమ్మె చేస్తున్న కార్మికులతో చర్చిస్తూ గ్రాడ్యూటి, వేతనాలు ఇతరత్ర డిమాండ్స్‌ను నవంబరులో జరుగనున్న బోర్డు సమావేశంలో చర్చించి పరిష్కరిస్తామని హామి ఇవ్వగా మాకు వ్రాతపూర్వకంగా ఇవ్వాలని కార్మికులు కోరారు. దానికి సమ్మతించని ఆయన పోలీసులను సంప్రదించటం వెంటనే సమ్మె చేస్తున్న కార్మికులు మల్లేష్, నాగమ్మ, మున్నీ, ముత్యాలు తదితరులను అరెస్టు చేశారు. ఈసందర్భంగా సిఐటియూ జిల్లా నాయకురాలు నిర్మల మాట్లాడుతూ కార్మికులతో చర్చలకు అని వచ్చిన శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం డిఈ పోలీసులతో చర్చించి కార్మికులను అక్రమ అరెస్టులు చేయించి ప్రైవేట్ వ్యక్తులతో పంప్‌హౌస్ వద్ద దౌర్జన్యంగా నీటిని వదలించటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకపోగా పోలీసులతో దౌర్జన్యంగా సమ్మెను విరమింపజేయటాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకూ వారికి అండగా సిఐటియూ సమ్మెను కొనసాగిస్తుందని తెలియజేశారు. శ్రీ సత్యసాయి ప్రాజెక్టు వారు వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేస్తూ 2021 జూలై నుండి బోర్డు ఇవ్వాల్సిన బోనస్ లీవ్, ఎన్ క్యాస్‌మెంట్ అందించి, ఐడి కార్డులు, ఇఎస్ఐ ఇవ్వాలని, పదవీ విరమణ పొంది మరణించిన, రాజీనామా చేసిన వారి కుటుంబాలకు గ్రాట్యుటీ వెంటనే చెల్లిస్తూ అవకతవకలు ఉన్న పిఎఫ్, ఇఎస్ఐని సరిచేసి, క్రాంటాక్టు విధానాన్ని రద్దు చేస్తూ ఉమ్మడి జిల్లాలోని 572 మంది కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి 4 నెలలు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో సిఐటియూ వర్కర్స్ పక్షాన పెద్దఎత్తును ఉద్య మిస్తుందని నిర్మల హెచ్చరించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని సిఐ కిరణ్ కుమార్‌రెడ్డి, శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం డిఈతో చర్చలు జరిపారు. జోసఫ్, ప్రసాద్, నభీరసూల్, రంగస్వామి, ఈశ్వరయ్య, నాగరాజు పాల్గొన్నారు.

## దేవరపల్లిలో ఉచిత గుండె వైద్యశిభిరం

**పామిడి, నవంబర్ 12 ప్రభాతవార్త**



పరీక్షిస్తున్న వైద్యడు అమర్నాథ్

ప్రజారోగ్యాల పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తోందని మండల వైస్ఎంపీపీ నక్కా సౌభాగ్యమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో ప్రజలకు ఆరోగ్య సేవలను అందించటానికి శనివారం కిమ్స్ సవేరా హాస్పట్ వారి సౌజన్యంతో మండల వైఎస్ఎంపీపీ నక్కాసౌభాగ్యమ్మ, సర్పంచ్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నకా ్కసౌభాగ్యమ్మ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని అందువల్ల ప్రతిఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. అనంతరం కిమ్స్ సవేరా హాస్పటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ అమర్నాథ్ దాదాపు 150 మందికి వైద్యసేవలను అందించారు. బిసి సంక్షేమసంఘం నియోజకవర్గ కార్యదర్శి నక్కా నారప్ప, వైసీపీ నాయకులు అర్.సి.వెంకట్రామిరెడ్డి, బొల్లు వెంకట్రామిరెడ్డి, నక్కా ఓబులేసు, నారపరెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాసులు, శంకర్, రాము, కిమ్స్ సవేరా హాస్పటల్ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రీ ప్రైమరీ స్టార్‌కిడ్స్ వేడుకలు



ఫ్రీ ప్రైమరీ స్టార్‌కిడ్స్ 100రోజుల వేడుకలు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త**

అనంతపురం పట్టణం బస్టాండ్ సమీపంలోని శ్రీ చైదన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్టార్ కిడ్స్ 100 రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ ఆధ్వర్యంలో నిర్వహజంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజిఎం సుబ్బారెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల గ్రాండ్ పేరెంట్స్, బోధన, బోధనేతర అధ్యాపక బృంద సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు చేసినటువంటి నృత్యాలను నాటికలను చూసి తన చిన్ననాటి పాఠశాల జీవితాన్ని వారి తాత గారి దగ్గర తనకున్న బంధాన్ని గుర్తు చేసుకుని ఆనందించారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్రమోహన్, ప్రీ.ప్రైమరీ, ప్రైమరీ ఇన్‌చార్జ్‌లు ఎన్.కోమలి, మాధవి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బాలల రక్షణలో జర్నలిస్టుల పాత్ర కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న చైల్డ్‌లైన్ ప్రతినిధులు

**కదిరి టౌన్, నవంబర్ 12, ప్రభాతవార్త**

బాలల రక్షణలో జర్నలిస్టులు ప్రధాన పాత్ర పోషించి ఎంతో సమాజ సేవ చేస్తున్నారని కదిరి ప్రజా సేవా సమాజ్ సంస్థ చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. ప్రజా సేవా సమాజ్ ఆధ్వర్యంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. చైల్డ్‌లైన్‌సే దోస్తి కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 2011 నుండి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 1098 పథకాన్ని నిర్వహిస్తూ 12 మండలాల పరిధిలో పాత్రికేయులు, ప్రభుత్వ అధికారుల సహకారంతో అనేక మంది బాలబాలికలకు రక్షణ; సంరక్షణ కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ సిబ్బంది మధు, లక్ష్మి, ప్రసన్న, మౌనిక, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

**ఆత్మకూరు నవంబర్ 1 2 ప్రభాతవవార్త**

ఆరోగ్యమే మహాభాగ్యమని అందువల్ల ప్రతిఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వ వైద్యలు డాక్టర్ దయాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో దీర్ఘకాలిక వ్యాధులపై వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ప్రజారోగ్యాల పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఈక్రమంలో కార్పోరేట్ హాస్పటల్స్‌ను తలదన్నేవిధంగా ప్రభుత్వాసుపత్రుల్లో అన్నిరకాల వైద్యసేవలను అందిస్తూ మందులను పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. అనంతరం మధుమేహం, బ్లడ్‌ప్రెజర్ రోగులకు వైద్యసేవలు అందించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు దయాకర్ సునీల్‌కుమార్, ఆరోగ్యసిబ్బంది,104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 12-11-2022 PM 10:18 Page 1



## రాజీ మార్గమే మా రాజ మార్గం

**- లోక్ అదాలత్‌లో న్యాయమూర్తుల పిలుపు**

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న న్యాయమూర్తులు

కక్షలు, కార్పణ్యాలకు వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి రాజ మార్గాన్ని అనుసరించాలని న్యాయమూర్తులు విజయ్‌కుమార్, శంబన్ లం సూచించారు. శనివారం కళ్యాణదుర్గం జూనియర్‌సివిల్ జడ్జి కోర్టుప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ.. చిన్న పొరపాటు, క్షణికావేశం కారణంగా గొడవలు, మనస్పర్ధలు పెట్టుకుని కేసులు దాకా వెళ్లి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవడమే కాకుండా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. చిన్న చిన్న నేరాలు,దొంగతనాలు, చేసిన వారు తమ తప్పు తెలుసుకునేలోగా ఏళ్ల తరబడి కాలయాపన జరిగిపోతుందని గుర్తు చేశారు. భార్య భర్తలు, కుటుంబ సభ్యులు, బంధువులు తమ చుట్టూ తిరుగుతున్నారని వీటిని పెద్దల సమక్షంలో రాజీ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోషియేషన్ సీనియర్ సభ్యులు కరణం తిప్పేస్వామి, దేవేంద్ర, కృష్ణమూర్తి, వెంకటేషులు, పట్టాబి, హరి, వాల్మీకి ప్రియాంక, సిఐ తేజోమూర్తి, ఎస్సైలు పాల్గొన్నారు.

## కొత్త తేరు తయారు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త**



స్థానిక కళ్యాణదుర్గం పట్టణం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవానికి జయం వంశోద్భావులచే తయారవుతున్న కొత్త టేకు తేరు. గతంలో 1880 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు దాదాపు 142 సంవత్సరాలు సేవలంధించిన పాత తేరు స్థానంలో కొలువు దీరనున్న కొత్తతేరు.

## జగనన్న కాలనీలను పరిశీలించిన జనసేన నాయకులు



స్థలాన్ని పరిశీలిస్తున్న జనసేన పార్టీ నాయకులు

**చిలమత్తూరు, నవంబర్ 12 ప్రభాత వార్త :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్ సూచన మేరకు మండలంలోని చాగలేరు గ్రామంలోని జగనన్న కాలనీలను శనివారం జనసేన పార్టీ నాయకులు పరిశీలించారు. అక్కడ కేటాయించిన ఇళ్ల స్థలాల్లో ఇంత వరకు ఇంటి నిర్మాణాలు చేపట్టలేదన్నారు. కారణాలను లబ్దిదారులను అడుగగా గ్రామాలకు రెండు కిలోమీటర్ల దూరంలో మరియు అడవీ ప్రాంతం వంకలు దాటుకుని పోవాలని అక్కడ ఇళ్ల నిర్మించినా నివాసం వుండడానికి ఏమాత్రం అనుకూలంగా లేని కారణంగా ఎవరు కూడా ఇళ్ల నిర్మించడానికి సుముఖంగా లేరని నిర్వాసితులు తెలిపారన్నారు. అదేవిధంగా పలగలపల్లి పంచాయతీ కల్లుకుంట గ్రామంలో జగనన్న కాలనీలను పరిశీలించడం జరిగింది. అక్కడ చెరువు ముంపు ప్రాంతంలో మరియు స్మశానానికి సంబంధించిన భూమి ఆనుకుని వున్నందున అక్కడ ఇళ్లు నిర్మించుకునేందుకు ఏమాత్రం నిర్వాసితులు అంగీకరించడంలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రహించి గ్రామాల దగ్గరగాని, గ్రామాల్లోని వారి స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోవడానికి అనుమతులు ఇస్తే కొ త్త ఇళ్లు కట్టుకోవడానికి ఏమాత్రం అభ్యంతరం లేదని నిర్వాసితులు అంటున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎవి రమణ, జిల్లా కార్యక్రమాల కమిటీ మెంబర్ అగ్గి శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు, వెంకటశివప్ప, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణమూర్తి, మనోహర్, మండల సంయుక్త కార్యదర్శి రంగనాథం, ఆర్ శివ, రమేష్, పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో సిపిఐ నాయకుల నిరసన

**లేపాక్షి, నవంబర్ 12 ప్రభాతవార్త :**



నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఆంధ్రప్రదేశ్ రాజధాని కోసం లక్ష కోట్ల రూపాయల నిధులు, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు, రామయ్యపట్నం ఓడరేవు, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజి వెంటనే ప్రకటించిన ఆంధ్రప్రదేశ్‌కు రావాలని ఏఐటియుసి సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బయన్న డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన లేపాక్షిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ, ఎఐటియుసి నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. నరేంద్రమోడి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, బయన్న, గౌతమ్‌కుమార్, సీనయర్ నాయకుడు నారాయణరెడ్డి, గంగాధర్, వెంకటేష్, మంజునాథ్, మధు, పాల్గొన్నారు.

## లేపాక్షి అలయాన్ని సందర్శించిన కర్నాటక డీన్ ఆచార్య



లేపాక్షి ఆలయంలో కర్నాటక డీన్ ఆచార్య

**లేపాక్షి, నవంబర్ 12 ప్రభాతవార్త :** ప్రపంచ పర్యాటక కేంద్రమైన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని కర్నాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం డీన్ చైర్మన్ ఆఫ్ స్టడీస్ అండ్ రీసెర్చ్ ఇన్ తెలుగు ఆచార్య ఎం.రామనాథం నాయుడు కుటుంబసమేతంగా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా దుర్గా, వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలోని చవితివినాయకుడు, ఏడు శిరస్సులు నాగేంద్రుడు, అర్థాంతరంగా ఆగిపోయిన కళ్యాణమండపం, సీతమ్మపాదం, అంతరిక్షస్తంభం, లతామండపం, తైలవర్ణ చిత్రాలను తిలకించి ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మాట్లాడుతూ తాను 30 సంవత్సరాలకు పైగా సార్వత్రిక విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుడుగా సేవలు అందించానని కర్నాటక రాచనగరి, మైసూర్‌లో తెలుగు భాషాభివృద్ధికి ఇతోధిక సేవలు అందిచానని, దేవాలయంలోని ప్రాచీన శిల్పకళ, చరిత్ర చాలా బాగున్నాయని తెలిపారు. ఆయన వెంట స్థానిక ప్రభుత్వ కళాశాల తెలుగు లెక్చరర్ గంగరాజు వున్నారు.

## అనాధాశ్రమానికి నగదు విరాళం

**గుత్తి, నవంబర్ 12 ప్రభాతవార్త :** పట్టణంలోని కొత్తూరు స్వీట్ సేవియర్ మెమోరియల్ ట్రస్ట్ అనాధాశ్రమానికి శనివారం విద్యుత్‌శాఖకు చెందిన హరిప్రసాద్‌యాదవ్ 12 వేల రూపాయలను విరాళంగా అందచేశారు. ఆయన తండ్రి లైన్‌మెన్ గోపాల్ జ్ఞాపకార్థం ఆయన 5 సంవత్సరాలుగా ఆయన ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. భవిష్యత్తులోను తాము అనాధాశ్రమానికి అండగా వుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, రంగమ్మ, సునీల్, అరవింద్, నరసింహులు, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందచేస్తున్న దృశ్యం

## 350 మంది తిరుమలకు పాదయాత్ర



పాదయాత్ర ప్రారంభిస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త :** పట్టణంలోని బాలాజీనగర్‌లోని బాలాజీ మందిరం నుండి శనివారం 350 మంది భక్తులు పాదయాత్రగా తిరుమలకు బయలుదేరి వెళ్లారు. పాదయాత్రను పట్టణ సిఐలు ఇస్మాయిల్, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ ఉపేంద్రారెడ్డి, భగీరథ నవీన్, తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. పట్టణం నుండి ప్రతి ఏడాది చేపట్టే తిరుమల పాదయాత్రలో భాగంగా మొదటి విడతగా 350 మంది భక్తులు బయలుదేరి వెళ్లారు. పట్టణం నుండి శివారు వరకు గోవిందనామస్మరణతో భక్తులు పాదయాత్ర చేపట్టారు.

## వాహనాల వేలంలో రూ.10 లక్షల ఆదాయం



వాహనాల వేలం నిర్వహిస్తున్న సెబ్ అధికారులు

**హిందూపురం, నవంబర్ 12 ప్రభాత వార్త :** అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన 50 వాహనాలకు శనివారం సెబ్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. వేలంలో ప్రభుత్వానికి 10,38,700 రూపాయల ఆదాయం సమకూరింది. జిఎస్‌టితో కలిపి 11,71,386 రూపాయల ఆదాయం వచ్చినట్లు సెబ్ సిఐ లక్ష్మీదుర్గయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎస్‌ఐలు శంకర్, పోతులయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జగనన్న కాలనీల పరిశీలన

**పరిగి, నవంబర్ 12 ప్రభాతవార్త :** జనసేన చేపట్టిన జగనన్న ఇళ్లు పేదల కంట్లో కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పరిగి మండలంలోని జగనన్న కాలనీలను పరిశీలించనున్నట్లు జనసేన మండల అధ్యక్షులు సురేష్ తెలిపారు. జగనన్న కాలనీలను పరిశీలించి ప్రజలకు వాస్తవాలు తెలియచేస్తామని ఆయన పేర్కొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి

**బొమ్మనహాళ్, నవంబర్ 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దర్గాహొన్నూరు గ్రామంలో ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలను ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పరామర్శించి, ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. మృతి చెందిన కుటుంబానికి ఒక కొత్త ఇల్లుకట్టిస్తామని, అంతేకాకుండా మృతి చెందిన కుటుంబంలో విద్యాభ్యాసం చేస్తున్న పిల్లలకు ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో చదువుకునేలా ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ ప్రమాదం జరగడం దురదృష్టకరమని, వారి కుటుంబానికి ఎంత సాయం చేసినా తక్కువేనని, కుటుంబాలకు అన్ని విధాలా భగవంతుడు రక్షించాలని వారు కోరరారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలన్నీ అందిస్తామన్నారు. అంతేకాకుండా బొల్లనగుడ్డం, గోవిందువాడ గ్రామాల్లో గజగౌరి మహోత్సవం సందర్భంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. స్థానిక మహిళలను ప్రజలను ఆప్యాయంగా పలకరించిపండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపిపి లాలూసాబ్, మాజీ జడ్పిటిసి నల్లారెడ్డి, కోఆప్షన్ మెంబర్ మహబూబ్ బాషా, నాయకులు ముల్లంగి నారాయణస్వామి, శరణప్ప గౌడ్, బడిగె వన్నూరుస్వామి, చెన్నరాయుడు, ఖాసిం, మనోహర్ శెట్టి, సర్పంచు గాదిలింగ, సిద్ధరాంపురం సర్పంచు, బసవరాజు, లోకేష్‌గౌడ్, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.



స్వామిని దర్శించుకుంటున్న మెట్టు గోవిందరెడ్డి

## కణేకల్ శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయగ్రంథాలయ వారోత్సవాలు

**కణేకల్లు, నవంబర్ 12 ప్రభాతవార్త :** జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్‌ఎం.ఉమామోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ ఆదేశాలమేరకు కణేకల్లు శాఖగ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20 వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడునని గ్రంథాలయ అధికారి టి.వన్నూరుస్వామి తెలిపారు. గ్రంథాలయాలు సమాజ అభివృద్దిలో అంతర్భాగమని గ్రంథాలయాలను అన్ని తరగతుల వాళ్ల ఉపయోగంచుకుని అభివృద్ధి చెందాలనికోరారు. అనంతరం వారోత్సవాల కార్యక్రమ వివరాలను వెల్లడించారు. 14నప్రారంభ వేడుకలు-బాలల దినోత్సవం, 15నపుస్తక ప్రదర్శన, 16నగ్రంథాలయ ఉద్యమనాయకులను స్మరించుకోవ టం, 17న రచయితల సందేశాలు, 18న విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు పోటీల నిర్వహణ, 19న మహిళా సాధికారతపై అవగాహన 20న డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన, ముగంపు వారోత్సవలు విజేతలకు బహుమతులు ప్రధానం జరుగుతాయని తెలిపారు. ఈ వారోత్సవాలలో అధికారులు విద్యార్థిని విద్యార్థులు ప్రజలు పాఠకులు పాత్రికేయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామని తెలిపారు.

## పెనుకొండ వైభవాన్ని చాటిన రామబ్రహ్మ పద్య కావ్యం



సన్మానిస్తున్న రచయితలు

**పెనుకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త :** శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా ఆధ్వర్యంలో పెనుకొండ రామబ్రహ్మం రాసిన రాపదము బ్రహ్మ హక్కు పద్యకావ్యం ఆవిష్కరణ సభ శనివారం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ప్రముఖ కవి రచయిత ఆశావాది శశాంక మౌళి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామబ్రహ్మం పుస్తకంలో సమసమాజ భావన, సమకాలీన కోణం ఉట్టిపడుతోంది అన్నారు. పుస్తకావిష్కర్తగా విచ్చేసిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. నేటి ఆధునిక సమాజంలో లోతు పాతులను పెనుకొండ వైభవాన్ని చాటేలా ఈ పుస్తకంలోని ప్రతిపద్యం మనకు తెలియజేస్తుంది అన్నారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా మాట్లాడుతూ.. రామబ్రహ్మం అలనాటి వేమన శైలిలో ప్రతిపద్యాన్ని సామాజిక కోణంతో రాసి అభినవ వేమనగా తన పద్య సాహిత్యాన్ని నేటి ఆధునిక కాలానికి అన్వయించి గొప్పగా రాసాడు అన్నారు. ఈ సభలో ప్రముఖ అష్టావధాని డాక్టర్ సమ్మె మాధవరాజు, సుధాకర్ దంతికి, జిరసం ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు, కార్యదర్శి శివన్న, రాజశేఖర్‌రెడ్డి, జయసింహా తదితరులు ప్రసంగించారు. ఈ సభలో రయితలను జిరసం సభ్యులు ఘనంగా సన్మానించారు.

## రామక్క భౌతికదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ



భౌతికదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

**గోరంట్ల, నవంబర్ 12 ప్రభాతవార్త :** గోరంట్ల మార్కెట్‌యార్డు డైరెక్టర్ గాండ్ల చంద్రశేఖర్ మాతృమూర్తి, రిటైర్డ్ టీచర్ గోవిందప్ప సతీమణి రామక్క శనివారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న శ్రీసత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షులు, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ గోరంట్ల పట్టణంలోని వారి స్వగృహానికి చేరుకుని రామక్క భౌతికదేహంపై పూలమాలలువేసి నివాళులుఅర్పించి మృతురాలికుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్‌మెంబర్ డాక్టర్‌బాష,సర్పంచు సరోజానాగేనాయక్, ఉపసర్పంచు రాజారెడ్డి, పులేరు ఉపసర్పంచు శ్రీనివాసులు, వార్డు మెంబర్ కోట్లో రంగారెడ్డి, చిట్టా తులసికుమార్, నరసింహారెడ్డి (సమర), మిక్చర్ కృష్ణారెడ్డి, తదితర వైసిపి నాయకులు నివాళులు అర్పించారు.

## చట్టం ఎవరి చుట్టం కాదని నిరూపించిన సిఐ సుబ్బరాయుడు

**-పోలీసులు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపిన మహిళా న్యాయవాది రమాపావనిరాయల్**



రమాపావనిరాయల్

**గోరంట్ల, నవంబర్ 12 ప్రభాతవార్త :** మహిళా న్యాయవాది మరియు బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు రమాపావనిరాయల్‌పై పాలసముద్రంకు చెందిన వడ్డీ నాగరాజు అనే వ్యక్తి బుధవారం అసభ్యంగా మాట్లాడడం పట్ల ఫిర్యాదు చేసిన వెంటనే సిఐ సుబ్బరాయుడు స్పందించి విచారణ చేసి అతనిపై కేసు నమోదు చేయడం పట్ల రమాపావనిరాయల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రమాపావని రాయల్ మాట్లాడుతూ ఎవరూ ఎలాంటి అన్యాయానికి గురికావాల్సిన అవసరం లేదని మహిళలకు ఏమాత్రం అన్యాయం జరిగినా ఎవరు బెదిరించినా దాడి చేసినా వెంటనే పోలీసులను ఆశ్రయించి నిందితులకు తగిన గుణపాఠం చెప్పేలా ముందుకు రావాలని ఈ సంఘటన విషయం మీడియాలో రావడంతో మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు వరదాపురం సూర్యనారాయణ అమెరికా నుండి స్పందించి తనకు ఫోన్ చేసి పరామర్శించడం ఎంతో ఆనందంగా వుందని అయితే తన సొంత పార్టీ నాయకులు తనకు జరిగిన అన్యాయంపై స్పందించకపోవడంపై ఆమె విచారం వ్యక్తం చేశారు.

## న్యూమోనియాపై అవగాహన

**శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), నవంబర్ 12, ప్రభాతవార్త**



న్యూమోనియాపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని నిడిమామిడి గ్రామంలో ప్రపంచ న్యూమోనియా దినోత్సవం సదర్భంగా జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి ఎస్.వి.కృష్ణారెడ్డి, మండల ఎంపిపి రమణారెడ్డి, పిహెచ్‌సి డాక్టర్ జ్యోష్ణ, సిహెచ్‌ఓ నగేష్ తదితరులు గర్భవతులు, బాలింతలకు న్యూమోనియా వ్యాధిపై శనివారం అవగాహన కల్పించారు. ముఖ్యంగా తల్లిపాలయొక్క విశిష్టత, పోషకాహార వినియోగంపై అవగాహన కల్పించి, ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. గర్భవతులు, బాలింతలకు ఎన్‌సిడి, సిడి మరియు పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థులకు పరీక్షలు, చిరువ్యాధులకు చికిత్స అందించి ల్యాబ్ పరీక్షలను మందులను ప్రజలకు అందించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, 104నందు అందించుసేవలను సద్వినియోగం చేసుకోవాలని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, పోషకారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వెంకటరమణ, చంద్రకళ, ఎంఎల్‌హెచ్‌పి సుస్మిత, ఆరోగ్య కార్యకర్తలుశివ, మంజులవాణి, అంగన్‌వాడీ వర్కర్ వేదవతి, ఆశా కార్యకర్తలు, ముంతాజ్, పార్వతమ్మ, నిర్మల, హసీనా, 104 సిబ్బంది లక్ష్మిపతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రావతి నదిలో పడి యువకుడు మృతి



మృతి చెందిన నాగభూషణం మృతదేహం

**పుట్టపర్తిటౌన్, నవంబర్ 12, ప్రభాతవార్త :** చిత్రావతి నదిలో కాలుజారి పడి ఒక యువకుడు మృతి చెందాడు. నగర పంచాయతీ పరిధిలోని కోవెలగుట్టపల్లికి చెందిన నాగభూషణం(34) అనే యువకుడు శుక్రవారం ఉదయం కాలకృత్యాలకు వెళ్ళి కనిపించలేదు. ఆయన అన్నలు సమీప పరిసర ప్రాంతాలలో వెతికినా కనిపించలేదు. శనివారాం ఉదయం చిత్రావతి నది ఒడ్డున శవమై కనిపించినట్లు బంధువులు తెలియజేశారు. మృతునికి ఇంకా వివాహం కాలేదని, నదిలో కాలుజారి పడి ఈతరానందున మృతి చెంది ఉండవచ్చని బంధువులు భావిస్తున్నారు. కాగా, ఎలా మృతి చెందాడన్న విషయం పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఈ విషయమై పుట్టపర్తిరూరల్ ఎస్ఐ బాబ్జాన్ కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అందరినీ ఆకట్టుకున్న విద్యార్థుల ఆటల పోటీలు

**-ఆటాడుకుందాం రా కార్యక్రమంకు విశేష స్పందన**



నాటక ప్రదర్శన దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 12 ప్రభాతవార్త :** జాతీయ పిల్లల దినోత్సవం సంద ర్భంగా నిస్వార్థ సంస్థ ఆధ్వ ర్యంలో శనివారం పట్టణంలోని స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆటాడుకుందాంరా పేరుతో నియోజక వర్గస్థాయిలో 3వ విడత జరిగిన ఆటల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలల్లో చదువుతున్న 200 మంది విద్యార్థులు తరలిరాగా వారికి నృత్యం, గానం, ఏకపాత్రాభినయం, నాటక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ తొలిదైవం విద్యార్థుల కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఈనెల14నజరిగే పిల్లలదినోత్సవంలో ప్రోత్సాహక బహుమ తులు అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో నిస్వార్థసంస్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్, ప్రతినిధులు శ్రీనివాస్, చంద్రమోహన్, చిరంజీవి,మంజు,శ్రీజ్యోతి,నాగరాజు, వేణుగోపాల్‌లతోపాటు ఉపాధ్యాయులు ఒ.కె.ప్రభు, నాగేంద్రలు అతిథులుగా హాజరయ్యారు.



వివిధ వేషధారణల్లోవున్న చిన్నారులతో నిస్వార్థ ప్రతినిధులు

## గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యేను నిలదీసిన సిపిఐ నాయకులు

**-పోలీసులు అడ్డుకోవడతంఓ కాసేపు ఉద్రిక్తత**

**-ఎట్టకేలకు సమస్యలు ఏకరువు పెట్టిన సిపిఐ నగర నాయకులు**



సమస్యలను ఎమ్మెల్యేకు వివరిస్తున్న సిపిఐ నేతలు

**అనంతపురం, నవంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో :** నగర పరిధిలోని 10వ డివిజన్‌లో శనివారం జరిగిన వైకాపా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక సమస్యలను సిపిఐ నగర సమితి నాయకులు ఏకరువు పెట్టారు. ముందుగా నగర కార్యదర్శి శ్రీరాములు నేతృత్వంలో పలువురు ఆ పార్టీ శ్రేణులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ వసీం సలీం వెళ్లాల్సిన మార్గంలో నినాదాలు చేశ్వారు. దీంతో పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎట్టకేలకు స్థానిక సమస్యలను ఎమ్మెల్యేకు ఏకరువుపెట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నగరంలోని 50 డివిజన్లలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం 191 కోట్ల ఏపిఎంఐపి నిధులు కేటాయించారని అయితే కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పైప్‌లైన్ల పనులు పూర్తి చేశారని తద్వారా ఆ డివిజన్లకు మాత్రమే త్రాగునీటి సదుపాయం కల్పించారన్నారు. పాత ఊరు ప్రాంతానికి చెందిన 20 డివిజన్లలో పైపు లైన్ల పనులు అరకొరగా చేయడంతో రెండు రోజుల కొకసారి తాగునీరు సరఫరా అవుతోందని విచారం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టక పోవడంతో గత వేసవి కాలంలో పిఎబిఆర్ పైపు లైన్ల లీకేజీతోతాగునీటి ఎద్దడి తీవ్రంగా ఏర్పడిందని తద్వారా నగర ప్రజలు 15 రోజులపాటు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. వెంటనే రోడ్లు, మురుగు కాల్వల పనులు పూర్తి స్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు లింగమయ్య, నగర సహాయ కార్యదర్శిలు రమణ, అల్లిపీర, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, ఎఐఎస్ఎఫ్ నాయకులు రమణయ్య, ఆ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ బాషా, నారాయణ స్వామి, కుర్షిద, జయలక్ష్మి, కృష్ణుడు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కన్నీరు పెట్టిస్తున్న జగనన్న ఇళ్ళు

**-చిలకం మధుసూధన్ రెడ్డి**



జగనన్న కాలనీల్లో లబ్ధిదారుల సమస్యలు తెలుసుకుంటున్న జనసేన నాయకులు దృశ్యం

**పుట్టపర్తిటౌన్, నవంబర్ 12, ప్రభాతవార్త :** పేదలకు వరం కావాల్సిన జగనన్న ఇళ్ళు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రజలను కన్నీరు పెట్టిస్తున్నాయని, జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణాలు వ్యనాదంలకే పరిమితం వ్యాయని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి విమర్శించారు. శనివారం పార్టీ అధినేత పిలుపు మేరకు జగనన్న ఇళ్ళు, ప్రజలకు కన్నీళ్ళు కార్యక్రమంలో భాగంగా ఆ పాఊర్ట నాయకులు నగర పంచాయతీలోని బ్రాహ్మణపల్లిలో నిర్మిస్తున్న కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇక్కడ 1200 ఇళ్ళు మంజూరు కాగా, మొదటి విడతలో 600 ఇళ్ళు మంజూరయ్యాయయన్నారు. ఇందులో 4 శాతం కూడా పూర్తీ కాలేదని, పునాదులు, గోడలకే పరిమితమయ్యాయన్నారు. పెరిగిన ముడిసరుకు ధరలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 లక్షల నిధులు ఏమాత్రం సరిపోవని, రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటా క్రింద పేదలకు నిధులు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కాగా ఒక సెంటు స్థలం గుట్టల్లో ఇచ్చారని, ఆ స్థలంలో ఎలా ఇళ్ళు కట్టుకుంటారని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేస్తూ ఇళ్ళు నిర్మాణంలో జగనన్న కన్నీరు పెట్టిస్తున్నారని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టి.సి.వరుణ్, ప్రధాన కార్యదర్శి పత్తిచంద్రశేఖర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి అబ్దుల్, పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం, ఓడిసి మండలాల అధ్యక్షులు పూలశివప్రసాద్, అల్లాడి జయరాం, మేకల ఈశ్వర్, నాయకులు బొగ్గరం శ్రీనివాసులు, తిరుపతేంద్ర, మారుతి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పునాదులకే పరిమితమైన జగనన్న ఇళ్ళు



జగనన్న కాలనీల్లో పునాదుల వద్ద నిరసన తెలుపుతున్న జనసేన నాయకులు

**కొత్తచెరువు, నవంబర్ 12, ప్రభాతవార్త :** నిరుపేదల సొంతింటి కల నేరవేర్చే బృహత్తర పథకమైన జగనన్న ఇళ్ళు పునాదులకే పరిమి తమయ్యాయని జనసేన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో పేదలకు కట్టించి ఇవ్వాల్సిన జగనన్న ఇళ్ళను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పూర్తీ చేయలేకపోతున్నదో వివరణ ఇవ్వాలని వారు ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రమైన కొత్త చెరువులో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు జగనన్న కాలనీల్లో పర్యటించారువ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దాదాపు 80 శాతంకుపైగా ఇళ్ళు పునాదులకే పరిమితం కాగా, మరికొన్ని లేఔట్లలో కనీస వసతులు లేకపోవడంతో ప్రారంభానికి కూడా నోచుకోలేదని, ఇక పేదవాడి సొంతింటి కల ఎప్పుడునెరవేరుస్తారని? నిలదీస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పూలశివప్రసాద్, దొడ్డికుంట నరేంద్ర, బాలినేని గంగాద్రి, పసల లోక్‌నాథ్, దాసరి నాగార్జున, సాకే తేజప్రదీప్, బాలాజీ, కిరణ్, శీన, బాబా, సాయి, రాజా తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సన్నిధిలో అఖండభజన



ప్రశాంతి నిలయంలో అంఖడ భజన కార్యక్రమం దృశ్యాలు



**పుట్టపర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త :** భగవాన్ సత్యసాయి బాబా సన్నిధి ప్రశాంతి నిలయంలో అఖండ భజన కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ప్రతి యేటా భగవాన్ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అఖండ భజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం సాయికుల్వంత్ సభా మందిరంలో అశేష భక్తజనం అఖండ భజన కార్యక్రమం ప్రారంభించారు. లోకకల్యాణార్థం విశ్వశాంతిని కాంక్షిస్తూ ప్రతి యేటా అఖండ భజన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ నెల 23న భగవాన్ తస్యసాయి బాబా 97వ జయంతిని పురస్కరించుకొని ఈ భజన కార్యక్రమాన్ని సత్యసాయి విద్యార్థులు, భక్తులు నిర్వహిస్తున్నారు. బాబా దివ్య వైభావాన్ని, అవతార విశేషాన్ని కీర్తిస్తూ ఈ కార్యక్రామన్ని 24 గంటల పాటు నిర్విఘ్నంగా కొనసాగిస్తారు. ఆదివారం మహామంగళహారతితో అన్నప్రసాదాలు పంపిణీ చేసి ఈ కార్యక్రమాన్ని ముగిస్తారు.